విలేకరులు కావలెను
పవర్ జాతీయ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఆసక్తి కలవారు, అనుభవం కలవారుసంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జీలు, మండలాలవారీగా విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది
ఇంచార్జ్ : పొన్నం మహేష్‌గౌడ్
90004 88885



Dr.PRK

# పవర్

పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళు తప్ప



రామకృష్ణ హాస్పిటల్స్
పక్షవాతం, డిస్క్ సమస్యలు, నడుమునొప్పి, మెడ నొప్పులకు పూర్తి చికిత్స కలదు.
నిరుపేదలకు ఉచిత వైద్యం
రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్
విజయ టాకీస్ దగ్గర, హనుమాన్ టెంపుల్ లైన్, హనుమకొండ
సెల్: 9849485100



సంపుటి : 01 సంచిక : 312 | ఆదివారం 9 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 4


# సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు



**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హైదరాబాద్, పవర్ న్యూస్

సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, R&R కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. ఈరోజు (శనివారం) సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర్వాయర్‌ను ఫాస్ట్‌ట్రాక్‌లో పూర్తి చేయాలని ఆదేశించారు. పత్తిపాకతో కొత్తగా 10 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని పేర్కొన్నారు.

**రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి..**

2.40 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణే లక్ష్యమని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. ఆగస్టు నెలాఖరులోగా పత్తిపాక డీపీఆర్ సిద్ధం చేస్తామని తెలిపారు. 96 శాతం పూర్తైన రోళ్లవాగుపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. రోళ్లవాగుతో 15 వేల ఎకరాల చివరి ఆయకట్టుకు నీరు అందజేస్తామని చెప్పుకొచ్చారు. భూసేకరణ, టెండర్లు, అనుమతులను సమాంతరంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్వాసితులకు పరిహారం, పునరావాసం వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పెండింగ్ సమస్యను 'యాక్షన్ పాయింట్'గా మార్చాలని సూచించారు. తదుపరి సమీక్షకు యాక్షన్ టేకెన్ రిపోర్ట్ తప్పనిసరని ఆదేశించారు. ఆయా ప్రాజెక్టులు పూర్తి చేసి రైతులకు నీరందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ పేర్కొన్నారు.

# వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ రేసులో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

- ఢిల్లీలో ఖర్గే, కేసీ వేణుగోపాల్‌తో సీనియర్ నేత వరుస భేటీలు
- సీఎం రేవంత్‌రెడ్డి, వేం నరేందర్‌రెడ్డి సానుకూల సంకేతాలు?
- ఢిల్లీ పర్యటనతో ఆశావహుల్లో కొత్త ఉత్కంఠ

హన్మకొండ (పవర్ న్యూస్ / ప్రత్యేక కథనం):

వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిత్వం విషయంలో కాంగ్రెస్ పార్టీలో కొత్త రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. పార్టీ సీనియర్ నేత, కట్టర్ కాంగ్రెస్‌వాదిగా గుర్తింపు పొందిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పేరు తాజాగా తెరపైకి రావడం స్థానిక రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

ఆయన అభ్యర్థిత్వంపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సానుకూలంగా ఉన్నట్లు వార్తలు వస్తుండగా, సీఎంకు అత్యంత సన్నిహితుడైన రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్‌రెడ్డి సైతం మద్దతుగా నిలుస్తున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

**అధిష్ఠానంతో వరుస సమావేశాలు**

ఇటీవల ఢిల్లీ పర్యటనకు వెళ్లిన డాక్టర్ రామకృష్ణ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో పాటు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌ను వారి నివాసాల్లో ప్రత్యేకంగా కలిశారు. రాబోయే ఎమ్మెల్సీ పోరులో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**ఈ భేటీలో ఆయన ప్రస్తావించిన ముఖ్యమైన అంశాలు:**

**సుదీర్ఘ సేవా ప్రస్థానం:** ఎన్ఎస్‌యూఐ (NSUI) స్థాయి నుంచి దాదాపు రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషిని వివరించారు.

**సేవా కార్యక్రమాలు:** 'రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్' ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అందిస్తున్న పలు సామాజిక, ఉచిత సేవా కార్యక్రమాలను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లారు.



**పార్టీకి కట్టర్ విధేయత:** ఎస్సీ వర్గానికి చెందిన తమ కుటుంబం మొదటి నుండి కాంగ్రెస్‌కే కట్టుబడి ఉందని, విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసినప్పటికీ స్వదేశంలో ప్రజలకు సేవ చేయడానికే రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పార్టీ కోసం జైలుకు కూడా వెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు.

**రేసులో పెరిగిన ఉత్కంఠ**

రాష్ట్ర నాయకత్వం నుండి అందుతున్న సానుకూల సంకేతాల నేపథ్యంలోనే రామకృష్ణ ఢిల్లీ స్థాయి నేతలతో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఒకవేళ పట్టభద్రుల ఎమ్మెల్సీ అవకాశం లభించని పక్షంలో, ప్రభుత్వంలో భాగమయ్యే కార్పొరేషన్ చైర్మన్ పదవినైనా కేటాయించాలని కోరినట్లు సమాచారం.

టికెట్ ఆశిస్తున్న ఇతర ఆశావహుల్లో డాక్టర్ రామకృష్ణ ఢిల్లీ భేటీలు కొత్త ఉత్కంఠను రేకెత్తించగా, తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానానిదే కానుంది

# హైదరాబాద్ మియాపూర్‌లో పేలిన బెలూన్ సిలిండర్.. నలుగురికి గాయాలు

**మియాపూర్ జీఎస్ఎం మాల్ వద్ద పేలిన బెలూన్ గ్యాస్ సిలిండర్**
**ఈ ఘటనలో నలుగురికి తీవ్ర గాయాలు**
**గాయపడిన వారిలో ఐస్ క్రీమ్ బండి యువకుడి పరిస్థితి విషమం**



హైదరాబాద్, పవర్ న్యూస్

హైదరాబాద్‌లోని మియాపూర్ పరిధిలో శనివారం గ్యాస్ సిలిండర్ పేలి నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానిక జీఎస్ఎం మాల్ సమీపంలో బెలూన్లలో గ్యాస్ నింపేందుకు ఉపయోగించే సిలిండర్ ఒక్కసారిగా పేలడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా తీవ్ర కలకలం రేగింది.

# జూరాలకు తగ్గుతున్న వరద ప్రవాహం



గద్వాల, పవర్ న్యూస్

మహారాష్ట్ర, కర్ణాటకలో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రియదర్శిని జూరాల జలాశయానికి శనివారం వరద భారీగా తగ్గినట్లు పీజేపీ అధికారులు తెలిపారు. శనివారం సాయంత్రానికి జూరాలప్రాజెక్టుకు ఎగువ నుంచి 1.73 లక్షల క్యూసెక్కులు ఇన్ ఫ్లో నమోదైంది. దీంతో ప్రాజెక్టు 21 క్రస్ట్‌గేట్లను ఎత్తి 1,38,495 క్యూసెక్కులు వరద నీటిని దిగువకు వదిలామన్నారు. విద్యుదుత్పత్తికి 29,525 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 45, ఎడమ కాల్వకు 820, కుడి కాల్వకు 600, కోయిల్ సాగర్ లిఫ్టుకు 630, నెట్టెంపాడు లిఫ్టుకు 547, భీమా లిఫ్టుకు 1300 క్యూసెక్కులు వినియోగించినట్లు వివరించారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 8.01టీఎంసీలు ఉన్నట్లు తెలిపారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లనున్న కేసీఆర్

**అనారోగ్య కారణాలతో ఇటీవల కన్నుమూసిన పెద్ది సుదర్శన్ రెడ్డి**

**పెద్ది కుటుంబ సభ్యులను పరామర్శించనున్న కేసీఆర్**

**ఇప్పటికే పెద్ది కుటుంబానికి రూ. 2.25 కోట్ల ఆర్థిక సాయాన్ని ప్రకటించిన కేసీఆర్**



హైదరాబాద్, పవర్ న్యూస్

పార్టీ ఆవిర్భావం నుంచి తనకు అత్యంత ఆప్తుడిగా, ముఖ్య అనుచరుడిగా ఉన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మరణంతో విషాదంలో ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయన ..మిగతా 2లో



# యూపీఐ ఛార్జీలపై మరింత స్పష్టతనిచ్చిన కేంద్రం

**యూపీఐ వినియోగదారులకు ఎలాంటి ఛార్జీలు ఉండవని వెల్లడి**

**భవిష్యత్తులో వ్యాపారులపై నామమాత్రపు ఎండీఆర్ విధించే అవకాశం**

**యూపీఐ వ్యవస్థ మన్నిక, భద్రత కోసమే ఈ చర్యలన్న కేంద్రం**

2



# త్వరలో సీఎన్‌జీలో కూడా బయోగ్యాస్ మిళితం

**దేశీయంగా ఉత్పత్తి పెంచాలన్న లక్ష్యంలో కేంద్రం**

**ఇంధన అవసరాలు తీర్చుకునేలా ప్రణాళికలు**

# లోయలో పడ్డ బొలెరో వాహనం

**ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు దుర్మరణం**



2

# ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌కు భారీ స్పందన

హైదరాబాద్, పవర్ న్యూస్

ఇందిరమ్మ ఇళ్ల టవర్స్‌కులబ్ధిదారుల నుంచి భారీ స్పందన వచ్చింది. 7,340 ఇళ్లకు 35,125 దరఖాస్తులు వచ్చాయి. ఈ దరఖాస్తులకు ఆగస్టు 10వ తేదీ వరకు మాత్రమే సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ గడువు విధించింది. ఆగస్టు 20వ తేదీ తర్వాత లాటరీ ద్వారా ఇళ్లను కేటాయించనుంది. మార్కెట్‌లో రూ.30 నుంచి రూ.58 లక్షల విలువైన ఫ్లాట్లను కేవలం రూ.6 లక్షలకే కాంగ్రెస్ సర్కార్ అందజేయనుంది.

లబ్ధిదారులకు ఇళ్లు రాకపోతే రూ.10 వేల డిపాజిట్‌ను పూర్తిగా తెలంగాణ ప్రభుత్వం తిరిగి చెల్లించనుంది. కుల, ఆదాయ సర్టిఫికెట్లు లేకుండానే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ఈ ఏడాదిలోగా టవర్స్ నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయనుంది. ఇప్పటికే 16 నియోజకవర్గాల్లో 7,340 ఫ్లాట్ల




నిర్మాణం చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.




## యూపీఐ ఛార్జీలపై మరింత

# స్పష్టతనిచ్చిన కేంద్రం

**యూపీఐ వినియోగదారులకు ఎలాంటి ఛార్జీలు ఉండవని వెల్లడి**

**భవిష్యత్తులో వ్యాపారులపై నామమాత్రపు ఎండీఆర్ విధించే అవకాశం**

**యూపీఐ వ్యవస్థ మన్నిక, భద్రత కోసమే ఈ చర్యలన్న కేంద్రం**

హైదరాబాద్, పవర్ న్యూస్

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలపై వినియోగదారుల నుంచి ఎలాంటి రుసుములు వసూలు చేయబోమని కేంద్ర ప్రభుత్వం శనివారం స్పష్టం చేసింది. భవిష్యత్తులో వ్యాపార లావాదేవీల కోసం 'మర్చంట్ డిస్కౌంట్ రేట్' (ఎండీఆర్) అమలు చేసినప్పటికీ, అది కేవలం నిర్దిష్ట పరిమితికి మించిన లావాదేవీలపై మాత్రమే ఉంటుందని, అది కూడా నామమాత్రంగానే ఉంటుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో వెల్లడించింది.

పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్-2007కు ప్రతిపాదించిన సవరణలపై విస్తృత స్థాయిలో చర్చ జరుగుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ స్పష్టతనిచ్చింది. యూపీఐ ద్వారా వ్యక్తుల మధ్య జరిగే (ౠ2ౠ) లావాదేవీలు యధావిధిగా ఉచితంగానే కొనసాగుతాయని పేర్కొంది. వ్యాపారులపై అకస్మాత్తుగా ఎండీఆర్ భారం మోపబోమని, ఒకవేళ రుసుములు ప్రవేశపెట్టినా అవి డెబిట్ లేదా క్రెడిట్ కార్డులపై విధించే ఛార్జీల కంటే చాలా తక్కువగా ఉంటాయని వివరించింది.

యూపీఐ వ్యవస్థ దీర్ఘకాలిక మన్నికను కాపాడటంతో పాటు, సాంకేతిక అభివృద్ధి, సైబర్ భద్రతను మరింత బలోపేతం చేసే ఉద్దేశంతోనే ఈ సవరణలు చేపడుతున్నట్లు ప్రభుత్వం తెలిపింది. సదరు బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన అనంతరం, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నేతృత్వంలోని కమిటీ ఎండీఆర్ అమలుపై తుది నిర్ణయం తీసుకోనుంది.

2026 జులై నెలలో యూపీఐ ద్వారా రూ. 29.9 లక్షల కోట్ల విలువైన 2,366 కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. ఈ వ్యవస్థ శరవేగంగా విస్తరిస్తున్న క్రమంలో, దాని నిర్వహణకు, సాంకేతిక భద్రతకు నిరంతర పెట్టుబడులు అవసరమని అధికారులు పేర్కొన్నారు. ఇదే తరుణంలో వినియోగదారులకు యూపీఐ సేవలు ఎప్పటికీ ఉచితంగానే అందుతాయని ఫోన్‌పే సీఈఓ సమీర్ నిగమ్ సైతం స్పష్టం చేశారు.

ఇప్పటికే పేమెంట్స్ కౌన్సిల్, ఫోన్ పే యాజమాన్యం కూడా యూపీఐ ఛార్జీలపై వివరణ ఇచ్చిన సంగతి తెలిసిందే.



# నకిలీ, ట్యాంపరింగ్ నంబర్ ప్లేట్లపై పోలీసుల ఉక్కుపాదం

హైదరాబాద్, పవర్ న్యూస్

నకిలీ, ట్యాంపరింగ్ నంబర్ ప్లేట్లపై హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు (ఎఎనవతీఝఝఎ ంతీఝటటఅఎ్రాశీశ్రీఅఎవ) ఉక్కుపాదం మోపారు. అలాగే ఈ నంబర్ ప్లేట్లపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్ చలానాల తప్పించుకునేందుకు ఫేక్ నంబర్ ప్లేట్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ సిటీ పోలీస్ ట్రాఫిక్ విభాగం జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఐదు క్రిమినల్ కేసులు నమోదు చేశామని వెల్లడించారు.ఆ వాహనాలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పంజాగుట్ట, చిలకలగూడ, దిండి, కంచన్‌బాగ్, చాంద్రాయణగుట్ట/బాండ్లగూడ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేశామని వివరించారు. ఆయా వాహనాలకు ప్రభుత్వం ఆమోదించిన ూౠ్రా నంబర్ ప్లేట్లు మాత్రమే ఉండాలని సూచించారు. నంబర్ ప్లేట్ల ట్యాంపరింగ్, ఫేక్ నంబర్లపై 'జీరో టాలరెన్స్' విధానం అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. నకిలీ, ట్యాంపరింగ్ నంబర్ ప్లేట్లు ఉండే వాహనాలను సీజ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు తప్పవని జోయల్ డేవిస్ హెచ్చరించారు.

# యూఏఈ బతుకమ్మ సంబురాలకు కేటీఆర్‌కు ఆహ్వానం

మొదటి పేజీ తరువాయి...

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో నిర్వహించనున్న బతుకమ్మ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎమిరేట్స్ తెలంగాణ కల్చరల్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఈటీసీఏ--యూఏఈ) ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ మేరకు శుక్రవారం నంది నగర్‌లోని కేటీఆర్ నివాసంలో ఆయనను కలిసి ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను కేటీఆర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈటీసీఏ ఆధ్వర్యంలో గత 16 సంవత్సరాలుగా యూఏఈలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రతినిధులు కేటీఆర్‌కు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా ప్రతి ఏటా బతుకమ్మతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. ఈసారి అక్టోబర్ 11, 2026న దుబాయ్‌లోని అల్ అహిలి స్పోర్ట్స్ క్లబ్లో నిర్వహించనున్న బతుకమ్మ సంబురాలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని కేటీఆర్‌ను కోరారు.



# హైడ్రాలో 150 డ్రైవర్ ఉద్యోగాలు

ఇటీవల హైడ్రా విడుదల చేసిన 150 డ్రైవర్ పోస్టుల భర్తీ కోసం నిర్వహించిన రిక్రూట్‌మెంట్ పక్రియ తీవ్ర గందగోళానికి దారి తీసింది. డ్రైవర్ పోస్టల కోసం రాష్ట్రంలోని నలుమూల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత శనివారం తెల్లవారుజామున 4 గంటల నుంచే భారీగా సరూర్‌నగర్ స్టేడియానికి చేరుకున్నారు. కేవలం 150 పోస్టులు ఉండగా.. ఊహించిన రీతిలో వేలాది మంది పోటెత్తడంతో స్టేడియం మొత్తం నిరుద్యోగులతో కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో కొంత ఉద్రిక్తత, తోపులాట చోటుచేసుకుంది. గంటల తరబడి లైన్లలో వేచి ఉన్నప్పటికీ అధికారుల వైపు నుంచి సరైన ఏర్పాట్లు లేకపోవడంతో నిరుద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. కనీసం తాగడానికి మంచి నీరు కూడా ఏర్పాటు చేయకపోవడంతో లైన్లలో వేచి ఉన్న యువత.. నిర్వాహకుల తీరుపై ఆందోళనకు దిగారు. ఉద్యోగం కోసం జిల్లాలు దాటి వస్తే అధికారులు నిర్లక్ష్యంగా ప్రవర్తించారంటూ నిరుద్యోగులు వాపోతున్నారు. వెంటనే స్థానిక పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ప్రస్తుతం అభ్యర్థులకు టోకెన్ ఇచ్చి వెనక్కి పంపిస్తున్నట్లు తెలుస్తోంది. టోకెన్‌లో చెప్పిన టైమ్ ప్రకారం అక్కడకు వచ్చి ఈవెంట్స్‌లో పాల్గొనాలని నిర్వాహకులు చెబుతున్నారు.

# 'అద్దెకు బాయ్‌ఫ్రెండ్' మోసం.. యువతులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరిక

**సోషల్ మీడియాలో 'అద్దెకు బాయ్‌ఫ్రెండ్' ప్రకటనలపై సజ్జనార్ హెచ్చరిక**

**యువతులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న కొత్త సైబర్ మోసం**

**ఆకర్షణీయమైన ప్యాకేజీలు చూపి అడ్వాన్స్ డబ్బులు వసూలు**

**డబ్బులు తీసుకున్న తర్వాత అకౌంట్లను బ్లాక్ చేస్తున్న కేటుగాళ్లు**

**అపరిచితులను కలవడం, వివరాలు పంచుకోవడం ప్రమాదకరమని సూచన**

హైదరాబాద్, పవర్ న్యూస్




సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న 'రెంట్ బాయ్‌ఫ్రెండ్' (అద్దెకు బాయ్‌ఫ్రెండ్) ప్రకటనల పట్ల యువతులు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ హెచ్చరించారు. మహిళలు, యువతులను లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు ఈ కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని ఆయన స్పష్టం చేశారు. ఈ మోసపూరిత వ్యవహారానికి సంబంధించిన వివరాలను తన 'ఎక్స్' ఖాతా ద్వారా సజ్జనార్ వెల్లడించారు.గంటపాటు కాఫీ మీటింగ్ కోసం రూ. 499, సినిమా డేట్ కోసం రూ. 1,249, షాపింగ్ కోసం రూ. 1,499, వివాహాలు, ఇతర శుభకార్యాలకు తోడుగా వచ్చేందుకు రూ. 1,999, రోజంతా అందుబాటులో ఉండేందుకు రూ. 4,499 అంటూ ఆకర్షణీయమైన ప్యాకేజీలతో కూడిన పోస్టర్లను ప్రచారం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇంటర్నెట్ నుంచి సేకరించిన లేదా 'ఏఐ' సాంకేతికతతో సృష్టించిన అందమైన యువకుల ఫోటోలను వాడుతూ, గోప్యత పాటిస్తామని నమ్మబలుకుతున్నారని పేర్కొన్నారు.ఈ ప్రకటనలను నమ్మి ఎవరైనా సంప్రదిస్తే, వారితో స్నేహంగా మాట్లాడి తొలుత అడ్వాన్స్ లేదా సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని డిమాండ్ చేస్తారని వివరించారు. డిజిటల్ వ్యాలెట్లు లేదా క్యూఆర్ కోడ్‌ల ద్వారా నగదు బదిలీ చేయించుకున్న వెంటనే బాధితుల ఖాతాలను బ్లాక్ చేస్తారని తెలిపారు. ఒకవేళ ఆన్‌లైన్‌లో పరిచయమైన వారిని నేరుగా కలిస్తే, వారి నుంచి బ్లాక్‌మెయిల్, బెదిరింపులు లేదా ఇతర భద్రతాపరమైన ప్రమాదాలు ఎదురయ్యే అవకాశం ఉందని కమిషనర్ హెచ్చరించారు.ఇలాంటి ఆఫర్లకు స్పందించవద్దని, ఎట్టిపరిస్థితుల్లోనూ ముందస్తుగా నగదు చెల్లించవద్దని సజ్జనార్ సూచించారు. తమ పిల్లల సోషల్ మీడియా కార్యకలాపాలపై తల్లిదండ్రులు నిరంతరం నిఘా ఉంచాలని కోరారు. ఎవరైనా ఈ మోసానికి గురైనా లేదా ఇటువంటి అనుమానాస్పద పోస్టులు గమనించినా వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930కు కాల్ చేయాలని లేదా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ ప్రకటనలపై సైబర్ క్రైమ్ విభాగం ఇప్పటికే విచారణ ప్రారంభించిందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని సజ్జనార్ స్పష్టం చేశారు.

# విశాఖకు వందేభారత్ స్లీపర్

న్యూఢిల్లీ, పవర్ న్యూస్

విశాఖపట్నం, ఐటీ రాజధాని బెంగళూరు మధ్య ప్రయాణించే ప్యాసింజర్లు, ఉద్యోగులకు దక్షిణ తీర రైల్వే తీపి కబురు అందించింది. ఈ రెండు నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని భారీగా తగ్గించేందుకు కొత్తగా 'వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్' రైలును నడిపేందుకు ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ మేరకు సమగ్ర నివేదికను తుది ఆమోదం కోసం రైల్వే బోర్డుకు పంపింది. ప్రస్తుతం వైజాగ్ -- బెంగళూరు మధ్య నడిచే సాధారణ రైళ్లకు 17 నుంచి 21 గంటల సమయం పడుతోంది. అయితే, ఈ కొత్త వందే భారత్ స్లీపర్ అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం కేవలం 15 గంటల కంటే తక్కువకే తగ్గిపోనుంది. వారంలో ఆరు రోజుల పాటు ఈ సర్వీసును నడపాలని ప్రతిపాదించారు.

బెంగళూరులో రాత్రి 8:00 గంటలకు బయలుదేరే రైలు మరుసటి రోజు ఉదయం 10:00 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో వైజాగ్‌లో రాత్రి 8:15 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10:00 గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైలు గుంటూరు, విజయవాడ, నంద్యాల, దరువరం మీదుగా దాదాపు 1,061



కిలోమీటర్ల మేర సాగనుంది. మార్గమధ్యంలో కృష్ణా కెనాల్ జంక్షన్, దువ్వాడ వంటి కీలక స్టేషన్లలో స్టాప్‌లు ఉంటాయి. సాధారణంగా వందే భారత్ స్లీపర్ రైళ్లు 16 కోచ్‌లతో నడుస్తుండగా, ఈ మార్గంలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల ఏకంగా 20 కోచ్‌ల భారీ రేక్‌తో నడపాలని నిర్ణయించారు. గంటకు 160 కి.మీ గరిష్ట వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉన్నప్పటికీ, ట్రాక్ పరిస్థితుల దృష్ట్యా సగటున 75 కి.మీ వేగంతో నడపనున్నారు. విమాన ప్రయాణానికి ధీటుగా ఉండే ఈ స్లీపర్ రైలు ఐటీ నిపుణులకు, తెలుగు ప్రజలకు ఎంతో ఊరటనివ్వనుంది.

# పెద్ది సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లనున్న కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

కుటుంబాన్ని స్వయంగా పరామర్శించనున్నారు. ఇందుకోసం నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని పెద్ది స్వగ్రామమైన నల్లబెల్లికి ఆయన వెళ్లనున్నారు. ఇంటి పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి కష్టకాలంలో పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటుందనే భరోసా ఇవ్వనున్నారు. ఈ పర్యటనలో భాగంగా పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబంతో పాటు నర్సంపేట నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులను కలిసి కేసీఆర్ ధైర్యం చెప్పనున్నారు. కాగా, ఇప్పటికే పెద్ది కుటుంబాన్ని ఆదుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ తరఫున రూ. 2.25 కోట్ల ఆర్థిక సహాయాన్ని కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే.

# ఢిల్లీలో మల్లికార్జున్ ఖర్గే, కేసీ వేణుగోపాల్‌లను కలిసిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ



**న్యూఢిల్లీ, పవర్ న్యూస్**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గారిని, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు శ్రీ మల్లికార్జున్ ఖర్గే గారు, శ్రీ కేసీ వేణుగోపాల్ గారు తనకు అందించిన ప్రోత్సాహం, ఆశీస్సులకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కోసం, తెలంగాణలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు.సామాన్య కార్యకర్తలు సైతం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వాన్ని కలుసుకుని తమ అభిప్రాయాలను చెప్పుకునే అవకాశం లభించడం కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలకు నిదర్శనమని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం కాంగ్రెస్ పార్టీ ద్వారానే వచ్చిందని , పేదలు మరియు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని పేర్కొన్నారు.దేశంలో పేదలకు భూమి అందించాలనే లక్ష్యంతో భూ సంస్కరణలు, భూ పంపిణీ కార్యక్రమాలకు నాటి



ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వం వహించారని గుర్తు చేశారు. తెలంగాణలో నాటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు.పేద ప్రజల ఆరోగ్యం కోసం కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశాయని, పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో కాంగ్రెస్ పాలనలో తీసుకున్న నిర్ణయాలు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు.ప్రస్తుతం తెలంగాణలో ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు అవుతున్నాయని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు,సన్నబియ్యం పంపిణీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాలు పేదలు, మహిళల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో బలంగా పనిచేస్తున్నామని , పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేస్తామని తెలిపారు.దేశంలో యువత, మహిళలు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు, బడుగు బలహీన వర్గాలు, దళితులు, గిరిజనుల హక్కులు మరియు సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్ గాంధీ గారిని దేశ ప్రధానమంత్రిగా చూడాలనే లక్ష్యంతో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త, యువత, మహిళలు మరియు ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పనిచేయాలని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు . రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో సామాజిక న్యాయం, సమానత్వం, పేదల సంక్షేమం మరియు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, బడుగు బలహీన వర్గాలకు, దళితులకు, గిరిజనులకు మరియు పేదలకు మరింత న్యాయం జరిగేలా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేస్తామని రామకృష్ణ అన్నారు.

# కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రం ముద్రించాలి

### ఆందోళనకు మద్దతు తెలిపిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్




**న్యూఢిల్లీ ఆగస్టు 8(పవర్):** భారత కరెన్సీ నోట్లపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఆయన విజ్ఞప్తి చేశారు.ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద కరెన్సీ నోట్స్ అంబేద్కర్ ఫొటో సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళనకు మంత్రి మద్దతు ప్రకటించారు. రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ అంబేద్కర్ దేశ చరిత్రలో కీలకమైన స్థానాన్ని కలిగి ఉన్నారని తెలిపారు.దేశానికి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడికి గౌరవ సూచకంగా కరెన్సీ నోట్లపై ఆయన చిత్రాన్ని ముద్రించడం సముచితమని మంత్రి పేర్కొన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగ విలువలను, సామాజిక న్యాయం, సమానత్వం, హక్కుల భావనను ప్రజల్లో మరింత విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కరెన్సీ నోట్లపై అంబేద్కర్ చిత్రాన్ని ముద్రించాలనే డిమాండ్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సానుకూలంగా స్పందించాలని మంత్రి కోరారు.

# పోలీసుల అదుపులో కంప్యూటర్ ఆపరేటర్లు..

### పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీలో ఫిర్యాదు!

**ఆత్మకూరు / పవర్ దినపత్రిక:**

ఆత్మకూరు మండలంలో పంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసిన ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఆత్మకూరు మండలం పెద్దాపురం గ్రామానికి చెందిన బలభద్ర రాంబాబు, మండల పరిషత్ కార్యాలయంలోని ఈ-పంచాయతీ ఆపరేటర్లకు డబ్బులు ఇచ్చి అక్రమంగా తప్పుడు పత్రాలు సృష్టించి, కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసి ఖాళీ స్థలానికి ఇల్లు నంబర్ తీసుకున్నాడు.గుర్తించిన పంచాయతీ కార్యదర్శి సంపూర్ణ పోలీసులకు ఫిర్యాదు చేయగా, రాంబాబుపై ఇదివరకే కేసు నమోదైంది. శుక్రవారం ఇద్దరు ఆపరేటర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఒక ఆపరేటర్ తప్పించుకునే ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకుని పట్టుకున్నారు.

మండల అధికారి అండదండలతోనే కంప్యూటర్ ఆపరేటర్లు ఇలా వ్యవహరిస్తున్నారని పలు పార్టీల నాయకులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రానికి చెందిన ఓ డీలరీ పరకాలలో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తెలిసినవారున్నారని, ఆత్మకూరు, సూర్యాపేటకు చెందిన కంప్యూటర్ ఆపరేటర్లతో కలిసి తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి ఇంటి నెంబర్లు మంజూరు చేయడం, అక్రమంగా రిజిస్ట్రేషన్ పత్రాలు అందించే వారని తెలుస్తోంది.

# గూడెప్పాడ్ గ్రామంలో నరకాన్ని తలపిస్తున్న అంతర్గత రోడ్లు

### – కంకర పోసి గాలికి వదిలేసిన వైనం.. పగిలిన పాత సీసీ రోడ్లతో ప్రజల అవస్థలు









**గూడెప్పాడ్, (పవర్ దినపత్రిక ప్రతినిధి):** హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలో పాలకుల, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. గ్రామంలోని అంతర్గత రోడ్ల దుస్థితిని చూస్తే అసలు ఇక్కడ అధికారులు ఉన్నారా లేదా అనే అనుమానం కలగక మానదు. ఒకవైపు పాత సీసీ రోడ్లు పూర్తిగా ధ్వంసమై మురుగుకూపాలుగా మారగా, మరోవైపు కొత్త రోడ్ల పేరుతో చేసిన అసంపూర్తి పనులు గ్రామస్థుల ప్రాణాల మీదకు తెస్తున్నాయి.

**పగిలిన పాత రోడ్లు.. నిలిచిన మురుగునీరు:** గ్రామ పరిధిలోని కేసీఆర్ కాలనీ-2 మరియు 6 ,7 వార్డ్ ఎస్సీ కాలనీలలో ఉన్న పాత సీసీ రోడ్లు పూర్తిగా పగిలిపోయి, పెచ్చులు లేచిపోయాయి. రోడ్డు పక్కన డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో మురుగునీరు, వర్షపు నీరు అంతా రోడ్డుపైనే నిలిచిపోతోంది. దీంతో ఆ దారి గుండా వెళ్లాలంటేనే ప్రజలు, ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అసహ్యానికి, ఇబ్బందులకు గురవుతున్నారు. దోమలు ప్రబలి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కేవలం కంకరతోనే సరిపెట్టిన వైనం:** ఇక కొత్త సీసీ రోడ్డు వేస్తామని ఎంతో హడావుడిగా శంకుస్థాపనలు చేసి, కొబ్బరికాయలు అయితే కొట్టారు కానీ.. ఆ తర్వాత అసలు పనుల ఊసే లేదు. కేవలం ముడి కంకర రాళ్లను రోడ్డుపై పోసి పూర్తిగా గాలికి వదిలేశారు. గతంలో మట్టి రోడ్డు ఉన్నప్పుడైనా కాస్త నడవడానికి వీలుగా ఉండేదని, కానీ ఇప్పుడు రోడ్డు నిండా పెద్ద కంకర రాళ్లు తేలి ఉండటంతో కనీసం నడవలేని పరిస్థితి ఏర్పడిందని స్థానికులు మొత్తుకుంటున్నారు.

**వాహనదారుల ఇక్కట్లు.. పంచర్ల మయం:** ఈ అసంపూర్తి రోడ్డు వల్ల ద్విచక్ర వాహనాలు, ఆటోలు నడిపే వారు నిత్యం అదుపుతప్పి కింద పడుతున్నారు. కంకర రాళ్లు గుచ్చుకుని టైర్లు పంచర్లు అవుతూ ఆర్థికంగా నష్టపోతున్నామని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం శంకుస్థాపన ఫలకాలకే పరిమితమై, చేతులు దులుపుకున్నారే తప్ప రోడ్డు వేయడంలో కాంట్రాక్టర్ గానీ, స్థానిక ప్రజాప్రతినిధులు గానీ ఎలాంటి శ్రద్ధ చూపడం లేదని స్పష్టమవుతోంది.

**ఉన్నతాధికారులు స్పందించాలి:** ప్రజాధనం వృధా చేస్తూ, ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్న అక్రమార్కులపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి నిలిచిపోయిన సీసీ రోడ్డు పనులను పక్కాగా పూర్తి చేయించి, పగిలిన పాత రోడ్లను బాగుచేసి గూడెప్పాడ్ ప్రజల ఇబ్బందులను తొలగించాలని కోరుతున్నారు.

**రిపోర్టర్: ఇర్సడ్ల వంశీకృష్ణ**
**పవర్ దినపత్రిక**

# Dr. Perumandla Ramakrishna Meets Mallikarjun Kharge and K.C. Venugopal in Delhi





New Delhi, August 8:

Senior Congress leader and Chairman of Ramakrishna Charitable Trust, Dr. Perumandla Ramakrishna, met Congress Party National President Shri Mallikarjun Kharge and AICC General Secretary Shri K.C. Venugopal at the AICC headquarters in New Delhi as a courtesy meeting.

Speaking at the AICC office later, Dr. Perumandla Ramakrishna expressed his gratitude to Shri Mallikarjun Kharge and Shri K.C. Venugopal for their encouragement, guidance and blessings. He said that he would continue to work with greater dedication for the Congress Party under the leadership of Telangana Chief Minister Shri Revanth Reddy.

He said that the opportunity for even ordinary party workers to meet the senior leadership of the Congress Party and express their views is a reflection of the democratic values of the Congress Party.

Dr. Ramakrishna recalled that the Congress Party played a historic role in Indiaµs freedom struggle and has taken several landmark decisions for the welfare and empowerment of the poor and weaker sections of society.

He recalled that former Prime Minister Smt. Indira Gandhi led several land reform and land distribution initiatives with the objective of providing land to the poor. He also said that in Telangana, former Chief Minister Dr. Y.S. Rajasekhara Reddy made higher education accessible to poor and middle-class students through initiatives such as the fee reimbursement scheme.

He stated that Congress governments have implemented several welfare programmes for the health and well-being of poor people, and that many of the decisions taken during Congress rule have helped provide better healthcare to the underprivileged.

Dr. Ramakrishna said that several welfare programmes are currently being implemented in Telangana under the leadership of Chief Minister Shri Revanth Reddy. He stated that initiatives such as Indiramma Indlu, distribution of fine rice, free electricity and free bus travel for women reflect the Congress governmentµs commitment to the welfare of the poor and women.

He said that Congress workers across Telangana are working strongly under the leadership of Chief Minister Revanth Reddy and that every party worker will work hard and with dedication to further strengthen the Congress Party



in the state.

He emphasized the need for the Congress Party to move forward more strongly for the rights and welfare of youth, women, employees, farmers, workers, Dalits, Adivasis and other weaker sections of society.

Dr. Perumandla Ramakrishna said that every Congress worker, youth, woman and believer in democracy should work together with the goal of seeing Shri Rahul Gandhi as the Prime Minister of India. He expressed confidence that under Rahul Gandhiµs leadership, social justice, equality, welfare of the poor and inclusive development can be achieved across the country.

He further stated that every Congress worker would work with dedication to strengthen the Congress Party and ensure greater justice and opportunities for weaker sections, Dalits, Adivasis and poor people across the country.



# నకిలీ ఇంటి నంబర్‌తో మోసం

## - పంచాయతీ వెబ్‌సైట్‌లో ఫోర్జరీ రికార్డు
## - రిజిస్ట్రేషన్‌కు ఉపయోగించేందుకు యత్నం.. ఐదుగురు అరెస్టు

**ఆత్మకూరు / పవర్ దినపత్రిక:**
ఇంటి స్థలానికి అక్రమంగా నకిలీ ఇంటి నంబర్ సృష్టించి, దానిని రిజిస్ట్రేషన్‌కు ఉపయోగించేందుకు ప్రయత్నించిన కేసులో ఐదుగురిని ఆత్మకూర్ పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ పత్రాల తయారీ, ప్రభుత్వ రికార్డుల ఫోర్జరీ, మోసానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై క్రైమ్ నంబర్ 152/2026 కింద బీఎన్ఎస్ సెక్షన్లు 318(4), 336(3) రెడ్‌విత్ 3(5) ప్రకారం కేసు నమోదు చేశారు.

**కేసు వివరాలు:**

హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన పంచాయతీ కార్యదర్శి నాగెల్లి అలియాస్ మరపల్లి సంపూర్ణ ఫిర్యాదుతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన బలభద్ర రాంబాబుకు 2019లో జరిగిన ఆస్తి పంపకాల్లో 140 చదరపు గజాల ఇంటి స్థలం వచ్చింది. ఆ స్థలాన్ని విక్రయించేందుకు యాక రాజుతో రూ.9.20 లక్షలకు ఒప్పందం కుదుర్చుకుని రూ.3 లక్షలు అడ్వాన్స్‌గా తీసుకున్నాడు.

**సబ్ నంబర్‌గా 4-168/1 సృష్టింపు:**

స్థలానికి ఇంటి నంబర్ లేకపోవడంతో రిజిస్ట్రేషన్ ఆలస్యం అవుతుందని భావించిన రాంబాబు, ఆత్మకూర్ ఎంపీడీవో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న బారుపట్ల సురేష్‌ను సంప్రదించినట్లు పోలీసులు తెలిపారు. త్వరగా ఇంటి నంబర్ సృష్టించి ఇస్తానని చెప్పడంతో సురేష్‌కు రూ.10 వేల నగదు ఇచ్చినట్లు వెల్లడైంది. రాంబాబు సోదరుడి ఇంటి నంబర్ 4-168కు సబ్ నంబర్‌గా 4-168/1ను సృష్టించేలా కుట్ర పన్నినట్లు పోలీసులు గుర్తించారు.

సురేష్ రాంబాబు వివరాలను గెదిపే రమేష్‌కు పంపి రూ.8 వేల వరకు ఇచ్చినట్లు తెలిపారు. రమేష్ అందులో రూ.4,500ను ఫోన్‌పే ద్వారా సుందరి ఉదయ్‌కుమార్‌కు పంపాడు. అనంతరం ఉదయ్‌కుమార్ పంచాయతీరాజ్ శాఖ కంప్యూటర్ ఆపరేటర్ మొహమ్మద్ అజీజ్‌కు వివరాలు పంపినట్లు పోలీసులు తెలిపారు. అజీజ్ తెలంగాణ ఈ-పంచాయతీ వెబ్‌సైట్‌లో పెద్దాపూర్ గ్రామ వివరాలను ఉపయోగించి ఇంటి నంబర్ 4-168/1, అసెస్‌మెంట్ నంబర్ 944 పేరుతో నకిలీ రికార్డు సృష్టించినట్లు గుర్తించారు. అందులో బలభద్ర రాంబాబు పేరుతో 2026 ఏప్రిల్ 1 నుంచి 2027 మార్చి 31 వరకు రూ.525 ఇంటి పన్ను విధించినట్లు నమోదు చేసి, ఆ నకిలీ పత్రాన్ని వాట్సాప్ ద్వారా పంపినట్లు పోలీసులు తెలిపారు.

**ఐదుగురిని అరెస్టు చేసిన పోలీసులు:**

నకిలీ పత్రాన్ని ప్రింట్ తీసుకుని స్థలం రిజిస్ట్రేషన్‌కు ఉపయోగించేందుకు రాంబాబు ప్రయత్నించినట్లు పోలీసులు వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శికి సమాచారం లేకుండా ఇంటి నంబర్ కేటాయించడంతో అనుమానం వచ్చి ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా, దర్యాప్తులో మొత్తం వ్యవహారం బయటపడింది.

ఈ కేసులో ఎ1 బలభద్ర రాంబాబు, ఎ2 బారుపట్ల సురేష్, ఎ3 గెదిపే రమేష్, ఎ4 సుందరి ఉదయ్‌కుమార్, ఎ5 మొహమ్మద్ అజీజ్‌లను పోలీసులు అరెస్టు చేశారు. నకిలీ ఇంటి నంబర్ సృష్టించడం, తప్పుడు పన్ను వివరాలు నమోదు చేయడం, డిజిటల్ మార్గాల్లో పత్రాలను పంపించడం, నగదు, ఫోన్‌పే ద్వారా డబ్బులు బదిలీ చేయడంపై దర్యాప్తు కొనసాగుతోంది. ప్రభుత్వ రికార్డులను తారుమారు చేసి రిజిస్ట్రేషన్‌కు ఉపయోగించే ప్రయత్నాలను సహించబోమని పోలీసులు హెచ్చరించారు



# మ్యాక్సీ గౌన్‌లో నుస్రత్..

## అదిరిపోయే లుక్!



తెలుగు, తమిళ్ అంటూ భాషతో సంబంధం లేకుండా ఎప్పటికప్పుడు తన అందచందాలతో.. అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంటున్న నుస్రత్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. 2006లో జై సంతోషీ మా అనే చిత్రం ద్వారా సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ ముద్దుగుమ్మ 2010లో తెలుగులో తాజ్ మహల్ సినిమాతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. 2016లో తమిళంలో వాలిబా రాజు వంటి చిత్రాలలో నటించి ప్రేక్షకులను ఆకట్టుకున్న నుస్రత్ ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ రోజుకొక ట్రెండీ ఫోటోతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ మేరకు తాజాగా మరో లేటెస్ట్ అవుట్‌ఫిట్‌తో ఆడియన్స్ ముందుకు వచ్చింది. ఎఫీ కాట్స్ అనే డిజైనర్ లేబుల్‌కు చెందిన ఐవరీ కలర్ కీరా డ్రెస్ ధరించి తన గ్లామర్‌తో కుర్రకారుకు చెమటలు పట్టించింది. షోల్డర్ లెస్ మ్యాక్సీ కాలమ్ గౌన్ ధరించిన ఈమె.. ఇందులో చాలా స్టైలిష్‌గా ఫోటో లకు ఫోజులిచ్చింది. వైట్ కలర్ జాక్వర్డ్ మెటీరియల్‌తో హెవీ పువ్వులను డిజైన్ చేశారు. డీప్ వీ నెక్ దీనికి బ్లాక్ కలర్ వెల్వెట్ స్టేట్‌మెంట్ బోతో కలిపి జత చేశారు. దీనికి సరళమైన జువెలరీతో తన మేకోవర్‌ను ఫుల్‌ఫిల్ చేసింది నుస్రత్. మొత్తానికి అయితే షోల్డర్ లెస్ మ్యాక్సీ కాలమ్ గౌన్ ధరించి తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది.

# క్లాసిక్ టచ్.. మాస్ యాక్షన్

## విశ్వనాథ్ అండ్ సన్స్ ట్రైలర్ సూపర్



సూర్య హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా విశ్వనాథ్ అండ్ సన్స్. చాలా రోజులుగా ఓ వర్గం ఆడియెన్స్‌లో క్యూరియాసిటీ క్రియేట్ చేస్తున్న ఈ సినిమా ట్రైలర్ మొత్తానికి విడుదలైంది. ఇక ఈ నెల 14వ తేదీన ఈ సినిమా థియేటర్లలోకి రాబోతోంది. అయితే ఈ ట్రైలర్ చూసిన తర్వాత సినిమాపై బజ్ మళ్లీ పెరిగేలా ఉంది. సూర్య సంజయ్ విశ్వనాథ్ అనే ఇంటర్నేషనల్ పిస్టల్ షూటర్ పాత్రలో కనిపిస్తున్నారు. ఒలింపిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించాలనే లక్ష్యంతో సంజయ్ ప్రయాణం మొదలవుతుంది. ఆ తర్వాత కథలో ఒక ఎమోషనల్ టర్న్ వస్తుంది. అభయ్ అనే చిన్న పిల్లాడికి బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ అవసరం కావడం, డోనర్ కోసం వారు శాన్ ఫ్రాన్సిస్కో వెళ్లడం ట్రైలర్‌లో చూపించారు. ఇంత చిన్న వయసులో అంత పెద్ద ఆపరేషన్ అనగానే మనసు కదిలిపోతుంది. ఈ ట్రాక్ సినిమాకు మెయిన్ పిల్లర్‌గా నిలుస్తుందని అర్థమవుతుంది.ఈ సినిమాలో సూర్య లుక్స్ చాలా కొత్తగా, స్టైలిష్‌గా ఉన్నాయి. డబ్బు, స్టేటస్ అన్నీ మనకు సౌకర్యం అవ్వాలి, అహంకారం కాకూడదు అని ఆయన చెప్పే డైలాగ్ ఆకట్టుకుంటుంది. ఫ్యామిలీ మ్యాన్‌గా, స్పోర్ట్స్ పర్సన్‌గా రెండు వేరియేషన్స్‌లో సెటిల్డ్ పర్ఫార్మెన్స్ ఇచ్చారు. కళ్లలో కనిపించే బాధ, లక్ష్యం సాధించాలనే కసి రెండూ స్క్రీన్‌పై బాగా పండాయి. నేచురల్‌గా నటించారు. హీరోయిన్ మమితా బైజు స్క్రీన్ ప్రెజెన్స్ ట్రైలర్‌కు ఫుల్ పాజిటివ్ వైబ్ తీసుకొచ్చింది. సూర్యతో ఆమె కెమిస్ట్రీ చాలా క్యూట్‌గా వర్కౌట్ అయింది. ఇద్దరి మధ్య చాలా ఏజ్ గ్యాప్ కనిపిస్తోంది. ఆ లవ్ కెమిస్ట్రీ హైలెట్ కానున్నట్లు అర్థమవుతుంది. ఒక పూల్‌లో ఆమెను సూర్య తోసేసే సీన్ సరదాగా ఉంది. నువ్వు నన్ను మిస్ అవుతావా అని పిల్లాడిని ఆమె అడిగే సీన్ బాగుంది.చివర్లో సూర్య బొమ్మ కార్లు పట్టుకుని ఆడుకుంటుంటే, చంద్రముఖిలో జ్యోతికలా బిహేవ్ చేస్తున్నావ్ ఏంటి అని వేసే పంచ్ నవ్విస్తుంది. వెంకీ అట్లూరి రాసిన డైలాగ్స్ ఈ ట్రైలర్‌కు అసలైన ప్రాణం పోశాయి. "మనుషులు విడిపోయేది గొడవల వల్ల కాదండీ, ఒక గొడవ తర్వాత ఎలా మాట్లాడాలో తెలియక" అని సూర్య చెప్పిన మాట నేరుగా మనసుకు హత్తుకుంటుంది. గెలిచేదాకా ఆపకూడదు, గెలిచిన తర్వాత ఆ గెలుపు గురించి ఎక్కువగా మాట్లాడుకోకూడదు అనే డైలాగ్ ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంది.

# ఎల్లోలో మెరిసిన బుట్టబొమ్మ!

## క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో పిక్స్



బుట్టబొమ్మ పూజా హెగ్డే మరోసారి తన గ్లామర్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు. విదేశీ వీధుల్లో, ఒక వినూత్నమైన కేఫ్ బ్యాక్‌డ్రాప్‌లో దిగిన ఆమె లేటెస్ట్ ఫొటోలు ఇప్పుడు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. పసుపు రంగు బాడీకాన్ డ్రెస్‌లో తన స్టైలిష్ లుక్స్‌తో కుర్రకారు హృదయాలను కొల్లగొడుతున్నారు. క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ ఇస్తూ షేర్ చేసిన ఈ గ్లామరస్ పిక్స్ అభిమానులను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రస్తుతం వెకేషన్ మూడ్‌లో ఉన్న పూజా హెగ్డే, బుడాపెస్ట్‌లోని ఒక వినూత్నమైన కేఫ్‌లో ఈ సరదా ఫొటోషూట్ చేశారు. గోడల నిండా చేతిరాత నోట్లు, నేలపై ఎండుగడ్డి చల్లి ఉన్న క్రియేటివ్ కేఫ్‌లో ఒక కలప స్టూల్‌పై కూర్చుని ఆమె క్యూట్‌గా ఫోజులిచ్చారు. "పుట్ ద పెస్ట్ ఇన్ బుడాపెస్ట్" అని తన ఫొటోలకు ఇచ్చిన సరదా క్యాప్షన్ నెటిజన్లను భలే ఆకట్టుకుంటోంది. ఎల్లో అవుట్‌ఫిట్ అట్రాక్షన్: ఈ ఫొటోషూట్‌లో పూజా హెగ్డే ధరించిన యెల్లో కలర్ ఫిట్టెడ్ మినీ డ్రెస్ ఆమె అందాన్ని మరింత పెంచింది. డీప్ వినెక్‌లైన్‌తో ఉన్న ఈ అవుట్‌ఫిట్‌కు తోడు ఓవర్‌సైజ్డ్ క్రీమ్ షేడ్ సన్‌గ్లాసెస్, కలర్‌ఫుల్ ప్యాటర్న్డ్ వెస్ట్ బ్యాగ్ మరియు హైహీల్డ్ మెటాలిక్ ప్లాట్‌ఫార్మ్ శాండల్స్‌ను మ్యాచ్ చేశారు. ఇక తన పక్కనే కలర్‌ఫుల్ బ్యాగ్ ఉంచి, ఒక చేతితో జుట్టును సరిచేసుకుంటూ ఆమె ఇచ్చిన క్యూట్ స్మైల్ నెటిజన్లను ఫిదా చేస్తోంది.



# రాయల్ లుక్‌లో రితికా..

## ఫ్యాన్స్ ఫిదా!

టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న ఢిల్లీ భామ రితికా నాయక్ ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. తన నటనతోనే కాకుండా, క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో కుర్రకారు హృదయాలను దోచుకుంటోంది. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ, తాజాగా షేర్ చేసిన ట్రెడిషనల్ ఫొటోషూట్ పిక్స్ నెట్టింట విపరీతంగా వైరల్ అవుతున్నాయి. సాంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోతూ అభిమానులను అలరిస్తున్నారు రితికా నాయక్. ఢిల్లీ నుంచి వచ్చిన రితికా నాయక్ చాలా తక్కువ సమయంలోనే తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ఇప్పటివరకు చేసిన సినిమాలన్నీ మంచి విజయాన్ని సాధించడంతో ఆమెను టాలీవుడ్‌లో లక్కీ హీరోయిన్‌గా అభివర్ణిస్తున్నారు. ఇక కెరీర్ ప్రారంభంలోనే వరుస విజయాలు అందుకోవడం వల్ల ఆమెకు అవకాశాలు వెల్లువలా వస్తున్నాయి. తన క్యూట్‌నెస్‌తో ప్రతి సినిమాలోనూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. సాంప్రదాయ దుస్తుల్లో అందంగా మెరిసిన రితికా నాయక్.. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు చూసి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ప్రసిద్ధ డిజైనర్ భార్గవి కునమ్ డిజైన్ చేసిన పాస్టెల్ పింక్ లెహంగా సెట్‌లో ఆమె దేవకన్యలా మెరిసిపోతున్నారు. ఇక గోల్డ్, పింక్ రంగు కలయికలో జరీ, సీక్విన్, బీడ్ వర్క్‌తో చేసిన స్లీవ్‌లెస్ బ్లౌజ్ ఆమెకు ఎంతో రాయల్ లుక్‌ను తెచ్చిపెట్టింది.